విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట   గురువారం 24 జులై 2025   పేజీలు : 8 వెల : 5.00


## తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు




హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కూకట్‌పల్లి, అమీర్‌పేట, పంజాగుట్ట, ప్యారడైజ్, ప్యాట్నీ, సికింద్రాబాద్, కోఠి, లక్డీకాపూల్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కారణంగా ఎక్కడికక్కడ వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి.దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు.. ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో.. వాహనదారులు మరో మార్గం ద్వారా గమ్య స్థానాలు చేరుకుంటున్నారు. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో.. పలు మార్గాల్లో అంబులెన్స్‌లు సైతం చిక్కుకు పోయాయి. ఈ నేపథ్యంలో రోగులతోపాటు వారి కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.తెలంగాణలో గత ఐదు రోజుల నుంచి వరుసగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మరి ముఖ్యంగా హైదరాబాద్‌లో వర్షాలు దంచికొడుతున్నాయి. దీని కారణంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపైకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరడంతో నగర వాసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉంది. సాయంత్రం కాగానే భారీ వర్షం పడుతుండడంతో.. ఉద్యోగులు ఇంటికి చేరుకోవడానికి పెద్ద సాహసమే చేయాల్సి వస్తుంది. నగరంలోని ప్రతి ప్రధాన కూడలిలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ఈ ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు పోలీసులు పెద్ద యజ్ఞమే చేయాల్సి వస్తోంది. భాగ్యనగరంలో కిలోమీటర్ ప్రయాణానికి వాహనదారుడికి జస్ట్ రెండు గంటలు సమయం పడుతుందంటే పరిస్థితి ఆలోచించుకోవచ్చు.అదీకాక తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ ప్రకటించింది. బుధవారం ఉదయం నుంచే పలు జిల్లాల్లో కుండపోతగా వర్షం కురుస్తోంది. మరీ ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంతోపాటు శివారు ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. అయితే అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ప్రజలకు వాతావరణ శాఖ స్పష్టంగా సూచించింది. ఇక రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నేటి నుంచి రానున్న నాలుగు రోజులపాటు వరుసగా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే ఉత్తర, ఈశాన్య తెలంగాణ ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. ఈ నేపథ్యంలో గోదావరి నదిలో నీటిమట్టం మరింత పెరుగుతోందంది. నదిలో నీటి ప్రవాహ ఉధృతి పెరుగుతోందని వివరించింది. దీంతో నదీ పరివాహక ప్రాంతాలతోపాటు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టింది. భారీ వర్షాలు నేపథ్యంలో జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. భారీ వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA


## రక్తదానం చేసిన కానిస్టేబుల్



**మల్యాల, జులై 23(మన వార్త ప్రతినిధి)**
మల్యాల కేంద్రానికి చెందిన కానిస్టేబుల్ పోచంపల్లి శంకర్ బుధవారం ఓ మహిళకు రక్తదానం చేసి ఆదుకున్నాడు. జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డప్పు లక్ష్మి అనే మహిళకు రక్తం అవసరం ఉండడంతో, మల్యాల మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులును సంప్రదించారు. దీంతో వెంటనే ఫోన్ చేసి శంకర్ ను సంప్రదించగా.. స్పందించిన ఆయన జగిత్యాల వెళ్లి రక్తదానం చేసి మహిళను ఆదుకున్నాడు. రక్తదానం చేసిన యువకుడిని ఈ సందర్భంగా పలువురు స్థానికులు ప్రశంసించారు.


## గుండెటపోటుతో ఆశ కార్యకర్త మృతి



**–రాజాపూర్ గ్రామంలో విషాదం...**

**శంకరపట్నం:జూలై 23(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
గుండెపోటుతో ఆశ కార్యకర్త మృతి చెందిన ఘటన రాజాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన మాతంగి భాగ్యలక్ష్మి(45) మంగళవారం అర్ధరాత్రి చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ లో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది.మృతురాలికి ఒక కొడుకు,కూతురు ఉన్నారు.బుధవారం మండల వైద్యాధికారి గొట్టే శ్రవణ్ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా రాజాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ



**శంకరపట్నం:జులై 23(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
డిప్యూటీ డిఎంహెచ్ఓ,డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసర్ డాక్టర్ రాజగోపాల్ శంకరపట్నం మండలం కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గతంలో మలేరియా,డెంగ్యూ వ్యాప్తి చెందిన గ్రామాలలో చేపట్టిన సానిటేషన్ పై ఆరా తీశారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహనకల్పించాలని సూచించారు.డయేరియా,డెంగ్యూ వ్యాధుల లక్షణాలను గుర్తించి టెస్టులు నిర్వహించాలన్నారు.రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి గొట్టే శ్రవణ్,ఎరడపల్లి ఎమ్,ఎల్,హెచ్,పి డాక్టర్ సురేష్, సూపర్వైజర్ అనిల్,ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య,ఫార్మాసిస్ట్ అర్చన ఉన్నారు.

## ఆర్టీసీలో ఉచిత ప్రయాణం



**–మహిళలకు అసలైన గౌరవం...**

కరీంనగర్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా కరీంనగర్ ఆర్టీసీ బస్టాండ్లో సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతోమంది విద్యార్థులు, చిరు ఉద్యోగులు, కూలీలు, పట్టణంలో పాలు కూరగాయలు అమ్ముకునే మహిళలకు ఎంతగానో ఆర్థిక వెసులుబాటును కల్పించిందని అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు తమ ఖర్చు ఆదా చేసుకుని లబ్ధి పొందాలని అన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ అద్దె బస్సులకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలను యజమానులుగా చేయడం గొప్ప విషయమని అన్నారు. అద్దె బస్సుల విధానం ద్వారా మహిళలకు ప్రతినెలా ఆదాయం సమకూరుతోందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత పథకాలు అమలు చేస్తూనే వారిని ఆర్థిక సాధికారత దిశగా తీసుకెళ్తున్నందుకు సాటి మహిళగా ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసీకి కావలసిన సహకారం అందిస్తున్నామని తెలిపారు. బస్టాండ్లలో ఎలాంటి ఘటనలూ జరగకుండా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతర సేవలు అందిస్తున్నామని అన్నారు. అనంతరం వ్యాసరచన, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. బస్టాండ్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ని పరిశీలించారు.ఆర్టీసీ బస్సులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిపి గౌస్ ఆలం, ఆర్టీసీ అధికారులు బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి.రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు ఎస్.భూపతిరెడ్డి పి.మల్లేశం , డిపో మేనేజర్ విజయ మాధురి, పిఓ సత్యనారాయణ, ఏవో శంకరయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గోరు చిక్కుడు కూర తిని ఒకే ఇంట్లో ముగ్గురు మృతి.. మిస్టరీగా మారిన మరణాలు!




కర్ణాటకలోని రాయచూర్‌లో షాకింగ్ ఘటన జరిగింది. గోరు చిక్కుడు కూర తిని ఒకే ఇంట్లో ముగ్గురు మృత్యువాత పడ్డారు. మృతులను రమేష్ (35), అతని కుమార్తెలు నాగమ్మ (8), దీప (6)గా గుర్తించారు.రాత్రి రమేష్ ఇంట్లో వండిన గోరు చిక్కుడు కాయల కూర, రోటీ, అన్నం, సాంబార్ తిన్నట్లు సమాచారం. భోజనం తర్వాత అదే రోజు తెల్లవారు జామున రమేష్ కుటుంబ సభ్యులందరూ తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుండగా.. బంధువులు లింగ్సుగూర్ ఆసుపత్రికి తరలించారు. వీరిలో రమేష్, నాగమ్మ చికిత్స అందించేలోపే మరణించారు. దీప రాయచూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (%=×మీ%) ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మరణించింది. రమేష్ భార్య పద్మావతి, మరో ఇద్దరు పిల్లలు కృష్ణ (11), చైత్ర (10) ప్రస్తుతం స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన సిర్వార్ తాలూకాలోని కె. తిమ్మాపూర్ గ్రామ నివాసితులలో భయాందోళనలను సృష్టించింది.రమేశ్ నాయక్ తన రెండెకరాల పొలంలో సీడ్ పత్తిని సాగు చేస్తున్నాడు. కుటుంబ అవసరాల కోసం పొలంలో కొంత భాగంలో కూరగాయలను సాగు చేశాడు. ఈ క్రమంలో పొలంలోకాసిన కూరగాయల్లో గోరు చిక్కుడు ఆదివారం ఇంటికి తీసుకురాగా.. సోమవారం రాత్రి వండుకుని ఆరుగురు కుటుంబ సభ్యులు తిన్నారు. మంగళవారం తెల్లవారు జామున వాంతులు, విరేచనాలు కావడంతో నిమిషాల వ్యవధిలోనే ముగ్గురు మృతి చెందారు. పొలంలో పంటకు పురుగుల మందు పిచికారీ చేశారని, పురుగు మందు ప్రభావం వల్లనే గోరుచిక్కుడు విషతుల్యమై ప్రాణాలు తీసి ఉంటుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. దీనిపై కవితల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# తుర్కపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన...



**-పల్లె దవాఖానా ఆకస్మిక తనిఖీ...**
**-డాక్టర్లు అందుబాటులో ఉంటూ పేషంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలి...**
**-జెడ్పీహెచ్ఎస్ పాఠశాలని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**-మెనూ ప్రకారం విద్యార్థులకు న్యాన్యమైన భోజనం పెట్టాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఆసుపత్రిలో డాక్టర్ , సిబ్బంది అందుబాటులో ఉంటూ వచ్చే పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రోజు తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో పల్లె దవాఖానని బుధవారం రోజు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హను మంతరావు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు సిబ్బంది అందు బాటులో ఉన్నారా..లేరా అని పరిశీలించారు. ఎం.ఎల్ హెచ్.పి అందుబాటులో లేకపోవడంతో ఎక్కడికి వెళ్ళారని అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా సిబ్బంది అందుబాటులో ఉంటూ సమయానికి వైద్యం అందించాలన్నారు. సమయపాలన పాటించాలన్నారు. ఆసుపత్రికి రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలకి వేసే వాక్సిన్ ప్రక్రియ సరళి ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన చిన్న పిల్లల తల్లులని ఏ ఆసుపత్రి లో డెలివరీ జరిగిందని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నందున ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి ఆర్థిక ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ సూచించారు. రెగ్యులర్ గా చిన్న పిల్లలకు వాక్సినేషన్ వేయిస్తున్నారా అని తల్లులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం తుర్కపల్లి మండలంలోని రుస్తాపురం గ్రామంలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి , స్కూల్ కి ఎంత మంది టీచర్స్ హాజరు అయ్యారని , అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. స్కూల్ లో చదువుకోవడానికి ఎంత మంది విద్యార్థులు వస్తున్నారని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నదని , విద్యార్థుల సంఖ్య పెరిగేలా బడిబాట కార్యక్రమాన్ని చేపట్టాలని చూచించారు. వంటగదిని పరిశీలించి , వంటకు ఉ పయోగించే వంట సరకు నాణ్యతను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్యం శానిటేషన్ నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా..లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు. పదవ తరగతి చదివే విద్యార్థులను బుక్స్ తీసి చదివించారు. ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయులు బోధనలు కొనసాగించాలని కోరారు. ఇప్పటి నుండే ఫైనల్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలి అన్నారు. ఈ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని , మన జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత కోసం మహాలక్ష్మి పథకం...



**-అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ నాయుడు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళా సాధికారత సాధించుటకు సాయపడుతుందని యాదగిరిగుట్ట అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ నాయుడు అన్నారు. బుధవారం రోజు యాదగిరిగుట్ట డిపోలో జరిగిన "మహాలక్ష్మి పథకం" సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 9 2023 రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాల్లో ఒకటైన " మహాలక్ష్మి (మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం) పథకం" ఈనాటికి రెండు వందల కోట్ల మహిళా ప్రయాణికులకు ఉపయోగపడిందని ఆయన అన్నారు. ఈ సంక్షేమ పథకాన్ని మహిళలు వినియోగించుకొని , సుమారు 6680 కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అలాగే ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని , యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ సి.ఎచ్ మురళీ కృష్ణ , అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ , గ్యారేజ్ ఇంచార్జ్ హనుమా నాయక్ , ఆర్టీసీ సిబ్బంది ముత్యాలు , మనోజ్ కుమార్ , ఆర్టీసీ ఉద్యోగులు , యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు దూరంగా ఉండాలి, లక్ష్యం వైపు పయనించాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



**-మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన కలెక్టర్...**

**వేములవాడ , జూలై 23 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, లక్ష్యం వైపు పయనించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, ఇంటర్, డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ ఇతర ఉన్నత విద్యా సంస్థల వద్ద డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. సమావేశంలో డీఎం హెచ్ ఓ రజిత, డీఏఓ అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, డీఐఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలి



**-కురిమెల్ల శంకర్...**
**-బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 23 (మనవార్త ప్రతినిధి )**
కొత్తగూడెం బహుజన సమాజ్ నియోజకవర్గ పార్టీ అధ్యక్షులు కురిమల శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో 42 బీసీ బిల్లు ను ఆమోధించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని . బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ను ఆమోధించి 9 షెడ్యూల్ లో పెట్టాలని వారు కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు వాక్యాలు ను ఖండిస్తూ, బీసీ ప్రజల కు వెంటనే క్షమాపణ చెప్పాలి అని వారు తెలిపారు. బీసీ బిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలి మహిళా రిజర్వేషన్ లలో బీసీ కోటను అమలు చేయాలి మండల్ సిపార్సు లను వెంటనే అమలు చేయాలి చట్ట సభల్లో, విద్య, ఉద్యోగం లలో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి. 50 నిధులతో బీసీ సబ్ ప్లాన్ ను దేశ వ్యాప్తంగా అమలు చేయాలి ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ ను రద్దు చేయాలి అని డిమాండ్ చేసారు. తెలంగాణ బీజేపీ ఎంపి లు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి బిల్లు ను అమోదించే విధంగా బాధ్యత తీసుకోవాలి అని, లేకపోతె తెలంగాణ బీసీ ల దోషి గా మిగిలిపోతారు అని వారు తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేసేటప్పుడు లేని న్యాయం నిపుణుల సలహాలు, ఇప్పుడు ఎందుకు అవసరం తెలంగాణ బీసీ ప్రజలకి తెలియజేయాలి అని పేర్కొన్నారు

# విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వ అండదండలు....



**-విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు...**
**-సక్పాల్ పటేల్ జన్మదిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు షూస్ పంపిణీ...**
**-గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపురం గ్రామంలో , ఆలేరు నియోజకవర్గంలోని అన్ని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూతురు సక్పాల్ పటేల్ జన్మదిన సందర్భంగా విద్యార్థిని , విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తో కలసి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల మంచి భవిష్యత్తు కల్పించి వారు ఒక మంచి స్థాయిలో ఉండాలన్నదే తమ అభిప్రాయమన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి డబ్బులు వృథా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సకల సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని , విద్యార్థులు అందరూ టీచర్లు చెప్పినది మంచిగా నేర్చుకొని ఒక మంచి స్థాయికి ఎదగాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలతో మంచి విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విదార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందితే విద్యార్థులకు కలెక్టర్ సైకిళ్లు పంపిణీ చేయడం ఎంతో సంతోష దాయకం అన్నారు. విద్యారులు అందరూ పోటీ తత్వంతో చదువుతూ అందరు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలన్నారు. వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ దొరకాలంటే తల్లిదండ్రులు పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థకి పెద్దపీట వేసిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు ఈరోజు ప్రభుత్వ ఎమ్మెల్సీ అయ్యారు.. అందుకు ఈ వేదిక నిదర్శనం అన్నారు. ప్రభుత్వ నియోజకవర్గంలోని విద్యార్థులందరికీ ఉచితంగా షూస్ పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. మన జిల్లాలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చదివిన ప్రభుత్వ స్కూల్ నుండి ఈ కార్యక్రమం చేపట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మన జిల్లా కూడా గత సంవత్సరం విద్యా వ్యవస్థలో చాలా మార్పు వచ్చిందని చెప్పారు. జిల్లాలో పేద విద్యార్థులని గుర్తించి వారి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు పరిస్థితి చూసి అ విద్యార్థిని దత్తత తీసుకొని చదివించడం అజ్బుగుతుందన్నారు. గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. కొన్ని గ్రామాల్లో మూత పడిన పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యాయని అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక అడ్మిషన్స్ వచ్చాయని , ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ , మందాపురం జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు మాలతి , సంబంధిత అధికారులు , ఉపాధ్యాయులు , గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ మజ్దూర్ సంఘ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం




**కీసర జూలై 23 (మన వార్త ప్రతినిధి)**
కీసర మండలం నాగారం పురపాలక సంఘం ఆవరణలో భారతీయ మజ్దూర్ సంఘ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది, బి ఎం ఎస్ ఏర్పడి 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈరోజు జండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి,మాజీ జెడ్పిటిసి మునుగంటి సురేష్, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీను గౌడ్ , అదేవిధంగా బిఎమ్ఎస్ రాష్ట్ర నాయకులు రాము, రాఘవేందర్, పురుషోత్తం,ప్రవీణ్ మరియు బిఎమ్ఎస్ సభ్యులు నాగారం పురపాలక సంఘ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది,నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ కార్మికుల శ్రమను ఈ ప్రభుత్వాలు దోపిడి చేస్తున్నాయి వారికి ఇష్టం వచ్చినట్లు సమయ సందర్భం లేకుండా కార్మికులచే పని చేయించడం జరుగుతుంది కావున కచ్చితంగా అందరూ ఐకమత్యంతో ముందుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు,అదేవిధంగా మునగంటి సురేష్ మాట్లాడుతూ రోజుకు ఎనిమిది గంటలు వారానికి 48 గంటలు మాత్రమే పని చేయాలి అంతకుమించి ఎక్కువ పని చేసినట్లయితే వారికి తప్పకుండా ఓటి చెల్లించాలి, మరియు వారికి ఆదివారం రోజు కచ్చితంగా సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి...



**-ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**
అర్హులైన లబ్ధిదారులు వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని ప్రతి సోమవారం డబ్బులు జమ వుతున్నాయని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. బుధ వారం రోజు ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని , అవి ఏ దశలో ఉన్నాయని పంచాయతీ సెక్రటరీ ని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు బెస్మెంట్ , పిల్లర్ లెవెల్ వరకు కట్టిన వారి ఇండ్లు పొటోలు తీసి అప్లోడ్ చేశారా అని హౌసింగ్ ఏఈ ని అడిగి తెలుసుకున్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని చెప్పారు. లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని , అవసరం ఉన్నంత లెవెల్ లోపే బెస్మెంట్ కట్టుకోవాలని సూచించారు. మీ మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మెటీరియల్ ను తక్కువ ధరలకు ఇవ్వాలని ప్రతి మండలంలో ఒక కమిటీ వేశామని , అన్ని సదు పాయాలను లబ్ధిదారులు వినియోగించుకుంటూ వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**–హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్..**

**–హసన్ పర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్..**

**హసన్ పర్తి జులై 23(మనవార్త ప్రతినిధి):**వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు,సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఓపి విభాగాన్ని పరిశీలించి అక్కడ ఉన్న పేషెంట్స్ తో కలెక్టర్ మాట్లాడి ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీని సందర్శించి మందుల నిల్వలను అడిగి తెలుసుకున్నారు.ఈ–ఔషధి పోర్టల్ లో ఫార్మసికి కావాల్సిన మందులను ఎలా ఇండెంట్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప కేంద్రాలకు మందులను ఏ విధంగా అందిస్తున్నారనే వివరాలను వైద్యులు,సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఎన్సిడి కార్యక్రమంలో బీపీ,షుగర్ లాంటివి ఏ విధంగా స్క్రీనింగ్ చేస్తున్నారని, బీపీ,షుగర్ వ్యాధిగ్రస్తులకు మందులను ఏ విధంగా అందుతున్నాయి అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తొలగింపు ప్రతిపాదనలో ఉన్న ఆరోగ్య కేంద్రంలోని పేషంట్ వార్డ్, థియేటర్లను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను పరిశీలించి నమూనాలను ఏ విధంగా సేకరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రమైన వాతావరణము ఉండాలని, నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు.అవసరమైన మందులు అన్ని ఫార్మసీలో అందుబాటులో ఉంచాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య,యుపిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ భార్గవ్,వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే సహించేది లేదు



**–జిల్లా అదనపు కలెక్టర్ నగేష్...**

**చిన్న శంకరంపేట జూలై 23 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

జిల్లాలో ఎరువుల కొరత లేదని కొన్ని పరిశ్రమలకు యూరియా తరలిస్తున్నారని, పలు పరిశ్రమల్లో యూరియా నిల్వ ఉంచుతూ కృత్రిమ కొరత సృష్టించడం జరుగుతుందని అలాంటి సంఘటనలు జరిగితే సహించేది లేదని, రైతులు యూరియా కోసం ఇబ్బందులు ఏర్పడితే సమాచారం అందివ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు,చిన్న శంకరంపేట మండలంలో మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పర్యటించారు గవలపల్లి లోని రామలింగేశ్వర ఫర్టిలైజర్ దుకాణాని తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు, స్టాక్ బోర్డును ఎప్పటికప్పుడు సూచించాలని, ఆయన దుకాదారులకు సూచించారు అనంతరం సూరారం గ్రామంలోని శ్రీ నిత్య కోళ్ల దానా కంపెనీని తనిఖీ చేసి దాన తయారు లో ఉపయోగిస్తున్న వస్తువులను ఆయన పరిశీలించారు, కంపెనీ నిర్వాహనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు, రైతులతో మాట్లాడి యూరియా కొరతపై అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరతలేదని యూరియా కోసం రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు, పరిశ్రమలలో యూరియా ఎరువును నిలువ ఉంచుతూ కృత్రిమ కొరత ఏర్పాటు చేయడం జరుగుతుందని సమాచారంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టడం జరిగిందని దాన కంపెనీలో ఎక్కడ కూడా యూరియా కలుపుతున్న ఆనవాలు లేవని, రైతులు యూరియా కోసం ఆందోళన చెందవద్దని యూరియా సమస్య వస్తే సమాచారం ఇవ్వాలని ఆయన రైతులకు సూచించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తం మృతి...



**నార్సింగి జూలై 23 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

అతివేగంగా లారీని నడుపుతూ తమ కారును వెనుక నుంచి ఢీ కొట్టినందున వెంబడించి ఆపడానికి ప్రయత్నించిన వ్యక్తి ని లారీ డ్రైవర్ ఉద్దేశపూర్వకంగా ఢీ కొట్టగా ఆ వ్యక్తి మృతి చెందిన సంఘటన నార్సింగి మండల పరిధి లోని వల్లూరు శివారులోనీ 44వ జాతీయ రహదారిపై జరిగింది. స్థానిక ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా రాయపోలు కు చెందిన సత్తి రెడ్డి (45) తండ్రి మల్లా రెడ్డి కారులో తిప్పాపూర్ లోని తన బంధువుల అంత్యక్రియలలో పాల్గొనడానికి అక్క, అన్నల తో పాటు వెళ్ళి తిరిగి తన గ్రామానికి వెళ్తిన్నాడు. మార్గ మధ్యంలో వల్లూరు హెచ్.పీ పెట్రోల్ పంపు వద్దకు రాగానే రామాయంపేట నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న హర్యానా రాష్ట్రానికి చెందిన లారీ ను డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వీరు ప్రయాణిస్తున్న కారును వెనుక, పక్క వైపు నుంచి ఢీ కొట్టి ఆప కుండా పారిపోయాడు. కారును ఢీ కొట్టిన లారీని సత్తిరెడ్డి వెంబడించి వల్లూరు బస్టాప్ వద్ద ఆపే క్రమంలో తమ కారును ఆపి లారీని ఆపడానికి ప్రయత్నించగా లారీ డ్రైవర్ ఉద్దేశపూర్వకంగా సత్తిరెడ్డి నీ ఢీ కొట్టి పారిపోయాడు. ఈ క్రమంలో లారీ చక్రాలు సత్తి రెడ్డి తల పై నుంచి వెళ్లగా తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదాన్ని చూసిన రోడ్డు పై ప్రయాణిస్తున్న ప్రయాణికులు కొందరు లారీని వెంబడించి తూప్రాన్ లో లారీని పట్టుకోగా లారీ డ్రైవర్ పారిపోయాడు. సంఘటనా స్థలానికి సిబ్బందితో చేరుకున్న స్థానిక ఎస్ఐ మృతదేహాన్ని రామాయంపేట ఆసుపత్రి కి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. మృతుడి సోదరుడు వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన తెలిపారు.

# ప్రజా సమస్యలకు పరిష్కారం చూపగలిగేది కమ్యూనిజమే





**–కమ్యూనిస్టులది త్యాగాల చరిత్ర..**

**–సిపిఎం రాష్ట్ర నాయకులు పి సోమయ్య..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై( 23 మనవార్త ప్రతినిధి)**

సుజాతనగర్:–సమాజంలో సకల సమస్యలకు పరిష్కార మార్గం చూపగలిగే శక్తి కమ్యూనిజానికి మాత్రమే ఉందని ప్రజల కోసం త్యాగాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీలకు ఉందని సిపిఎం రాష్ట్ర నాయకులు పి సోమయ్య అన్నారు. రెండు రోజులపాటు జరగనున్న రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సూచికగా సిపిఎం సీనియర్ నాయకులు కొమర రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.క్లాసుల ప్రిన్సిపాల్ గా మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాత్రాల తిరుపతిరావు వ్యవహరించగా సిపిఎం విశిష్టత అనే అంశంపై పి సోమయ్య క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజంలో నిరుద్యోగం పేదరికం విలయతాండవం చేస్తాయని వీటికి పరిష్కారం మార్గాలు పెట్టుబడుదారి వ్యవస్థలో లేవని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ఒకవైపు ఆకలి దరిద్రంతో కొట్టుమిట్టాడుతున్న సమాజం మరోవైపు సకల సంపదలు రాజభోగాలు అనుభవిస్తున్న సంపన్న వర్గం మరొకవైపు తయారు చేస్తుందని విమర్శించారు లాభాల వేటలో పేదల శ్రమను నిలువునా దోచుకుంటారని ఆయన విమర్శించారు. పెట్టుబడిదారి సమాజం సంక్షోభాల సమాజమే తప్ప ప్రజలకు వారి దయనందిన సమస్యలకు పరిష్కార మార్గం చూపే సత్తా లేదని అంతిమంగా పెట్టుబడుదారి వ్యవస్థకు ప్రత్యామ్నాయం కమ్యూనిజం మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. కమ్యూనిజం వచ్చినప్పుడే జాతి సంపద అంతా ప్రజల చేతుల్లోకి వస్తుందని అందరూ సమానంగా జీవించే వ్యవస్థ ఏర్పాటు అవుతుందని ఆయన పేర్కొన్నారు. కష్టజీవుల రాజ్యం కొరకు దోపిడీ వ్యవస్థ కు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని ఆయన కొనియాడారు దేశ స్వాతంత్రం కోసం అలాగే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజల తరఫున పోరాడి ప్రాణ త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టులను ఆయన కొనీయాడారు. ఒకప్పటి ప్రపంచం మితవాద శక్తులు ఏక ధ్రువ ప్రపంచంగా ఉన్న ప్రపంచం నేడు కమ్యూనిజం వైపు చూస్తోందని దానికి నిదర్శనమే శ్రీలంక నేపాల్ వంటి దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు అధికారంలోకి రావడం వెనిజులా లాంటి దేశాలలో మరలా వామపక్ష శక్తులు అధికారంలోకి రావడం మితవాద శక్తులను తిప్పి కొట్టడమేనని రుజువు చేసిందని అన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద కార్పొరేట్ రాజకీయాలు ఊపొందుకుంటున్నాయని దీనికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి దేశ సమగ్రతను ప్రజల మధ్య సోదర భావాన్ని కాపాడడానికి ప్రజలను చైతన్యం చేసి పోరాటాల్లోకి తీసుకురావాల్సిన బాధ్యత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. లిఅనంతరం మతం మతోన్మాదం అంశంపై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు క్లాసు బోధించారు మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజా సమస్యలు గాలికి వదిలేసి బిజెపి ప్రభుత్వం రాజకీయ పబ్బం గడుపుతోందని ఎద్దేవ చేశారు. ప్రతి అంశాన్ని మతకోణంలో చూపించి ప్రజలను విభజించు పాలించు అనే బ్రిటిష్ నినాదంతో నేటి నరేంద్ర మోడీ ప్రభుత్వం పాలిస్తోందని విమర్శించారు. పెరుగుతున్న నిరుద్యోగం నిత్యవసర సరుకులు ధరలు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ వంటి అంశాలపై ప్రజలు ఐక్యంగా ప్రశ్నించకుండా బిజెపి ప్రభుత్వం మతం అనే అంశాన్ని ముందుకు తీసుకొచ్చి ప్రజల మధ్య సెంటిమెంట్ భావాలు రెచ్చగొడుతుందని ఆయన దుయబట్టారు. మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా సైద్ధాంతిక సాంస్కృతిక రంగాలలో పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ధర్మ మండల కార్యదర్శి వీర్ల రమేష్ కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర శ్రీనివాస్ కొండేకృష్ణ,నాగ చందర్, బానోతు కుమారి ,గండమాల భాస్కర్ మండల కమిటీ సభ్యులు భుక్య శంకర్ ,బాలువెంకటేశ్వర్లు ,శ్రీకాంత్ శ్రీలక్ష్మి,జగన్, జ్యోద్ రామ్, సోలం నాగారతమ్మ, వీర్ల మల్లేష్, వీర్ల సత్యం,చింతాల శ్రీను శాఖ కార్యదర్శులు లిక్కి నాగరాజు,ఉగ్గం కోటేశ్వర రావు,నల్లగొర్ల రమేష్, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకండి సమాచారం ఇస్తే సురక్షిత ప్రాంతానికి తరలిస్తాం



**–రామయంపేట తహసిల్దార్ రజనీకుమారి..**

**రామాయంపేట జూలై 23 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

రామాయంపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తహసిల్దార్ రజని కుమారీ మాట్లాడుతూ రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని ఎవరైనా శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో నివసిస్తే తాసిల్దార్ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలని ఆమె మండల ప్రజలకు సూచించారు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు నివసించకూడదని అలాంటి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# మహాలక్ష్మి పథకం తో 200 కోట్ల ఉచిత ప్రయాణాలు




**–స్వామి ఆర్టీసి డిపో మేనేజర్..**

**జహీరాబాద్, జులై 23 (మన వార్త):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసి) మహాలక్ష్మి పథకం ద్వారా 2 వందల కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పిస్తుందని జహీరాబాద్ ఆర్టీసి డిపో మేనేజర్ టి స్వామి అన్నారు. బుధవారం జహీరాబాద్ ఆర్టీసి డిపో ఆవరణలో మహాలక్ష్మి పథకం 200 కోట్ల ఉచిత ప్రయాణాలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జహీరాబాద్ పురపాలక సంఘం కమిషనర్ సుభాష్ రావు దేశ ముఖ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుణ పాల్గొన్నారు. మహాలక్ష్మి పథకం పై వ్యాస రచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థినీలకు బహుమతులు ప్రధానం చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రభుత్వ మహిళ ఉపాధ్యాయులను, తదితరులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిపో మేనేజర్ టి స్వామి, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, గ్యారేజ్ ఇంచార్జ్ తిరుమలేష్, డిపో సూపర్వైజర్లు, చంద్రప్ప, సిబ్బంది, మహిళా ప్రయాణికులు పాల్గొన్నారు.

# డాక్టర్ ప్రత్యూష కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్




**–ఏసిపికి వినతి పత్రం ఇచ్చిన జేఏసీ నాయకులు..**

హనుమకొండ జులై 23(మనవార్త ప్రతినిధి):బుధవారం ఇటీవల బలవన్మరణానికి పాల్పడిన డాక్టర్ ప్రత్యూష కుటుంబాన్ని రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్,టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన వివిధ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మరియు కేంద్ర సంఘ నాయకులు డాక్టర్ ప్రత్యూష చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది.ఈ సందర్భంగా కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ యావత్ రాష్ట్ర టీఎన్జీవోస్ సంఘం డాక్టర్ ప్రత్యూష కుటుంబ సభ్యులకు మరియు పిల్లలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని వరంగల్ నగర కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామ్ కిషన్ వేణుగోపాల్ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజేందర్ సోమన్న భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవి జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాజా పాషా శ్రీనివాస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణరావు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శంకర్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి మెదక్ జిల్లా అధ్యక్షులు నరేందర్ నిజామాబాద్ అధ్యక్షులు సుమన్ నాలుగవ తరగతి ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్ కేంద్ర సంఘ బాధ్యులు రాగి శీను, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, శ్యామ్,లక్ష్మీ ప్రసాద్, జిల్లా బాధ్యులు పాలకుర్తి సదానందం శంకేశి రాజేష్ పనికర రాజేష్ రాజమౌళి పుల్లూరు వేణుగోపాల్ టిజిఓ జిల్లా బాధ్యులు డాక్టర్ ప్రవీణ్,మురళీధర్ రెడ్డి,రాజేష్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎచ్ఎఎల్ కాలనీలో నూతన బస్ స్టాప్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 23(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ ఎచ్ఎఎల్ కాలనీలో కీ"శే శ్రీమతి దుందుముల్ల రాధమ్మ, కీ"శే శ్రీ లక్ష్మి నారాయణ రెడ్డి, శ్రీ దుందుముల్ల వెంకట రంగా రెడ్డి గార్ల జ్ఞాపకర్ధంగా దుందుముల్ల ఇంద్రసేనారెడ్డి నిర్మించిన నూతన బస్ స్టాప్ ను మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా హాజరై తన చేతుల మీదిగా నూతన బస్ స్టాప్ ను ప్రారంభించారు.అనంతరం ఎచ్ఎఎల్ కాలనీవాసులకు, వృద్ధులకు, విద్యార్థులకు అందరికి అందుబాటులో ఈ నూతన బస్ స్టాప్ నిర్మించిన ఇంద్రసేనా రెడ్డిని శాలువాతో సత్కారించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, చిత్తరమ్మ ఆలయ చైర్మన్ కూన అంత్తయ్య గౌడ్, ఆర్.బాలరాజు, పి. మహేందర్ రెడ్డి, ఇంద్రసేన గుప్తా, డి.లక్ష్మీనారాయణ రెడ్డి, డి. ఎల్లారెడ్డి, డి. సంజీవ రెడ్డి,ఎం. సంజీవ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీరాములు,యాదగిరి, వేణుగోపాల్ రెడ్డి,వర్మ, యాంసాగర్, గౌరిశెట్టి శివ, హఫీజ్ అలీ, ఆరిఫ్, నబి, డాన్ శీను, రమేష్, ఏశ్వంత్ రెడ్డి మరియు కాలానీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**తూప్రాన్ జూలై 23(మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)**
మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామానికి చెందిన నేతి కుంట లక్ష్మణ్ గత సంవత్సరం అనారోగ్యంతో నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థిక సాయం కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సహకారంతో మంజూరైన 26,500 రూపాయల చెక్కును మనోహరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లబ్ది పేర్ల శ్రీనివాస్ గౌడ్ బుధవారం లబ్ధిదారుడు లక్ష్మణ్ కు చెక్కు అందజేశారు.ఆరు గ్యారెంటీ లపై బిఆర్ఎస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించే తప్పుడు ఆరోపణలు చేస్తుందని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త కాపు శ్రీనివాస్ , తుమ్మల రాజు యాదవ్ ,వీరబోయిన గోపాల్ , వెంకటేశం గుప్తా, ప్రభాకర్ గౌడ్ , వీరబోయిన మహేష్ , మహమ్మద్ మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం



**గంభీరావుపేట, జూలై 23 మనవార్త ప్రతినిధి**
స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ సైన్స్ ఎగ్జిబిషన్ పోటీల్లో ప్రతిభ చాటి పోటీలకు ఎంపికైన గంభీరావుపేట మండల దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను బుధవారం సన్మానించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు విద్యార్థులను అభినందించి రూ. 5 వేల ఆర్థిక సహాయం వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ప్రభుత్వ పాఠశా లలో చదువుకుంటూ కొత్త కొత్త ఆవిష్కరణ లో భాగంగా క్లీనింగ్ మిషన్ ఆవిష్కరణ చేసిన మాలోత్ సుప్రియ, ఈరవేణి మధుప్రియ, శ్రీ చైత్ర లకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. దేశ రాజధాని ఢిల్లీలో సైన్స్ ఎగ్జిబిషన్లో ఈ కొత్త ఆవిష్కరణను ఈ విద్యార్థులు ప్రదర్శించడం పాఠశాలకు మండలానికి జిల్లాకే గర్వకారణం అన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డురాదన్నారు. విద్యార్థులు తమకిష్టమైన రంగాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో 95 శాతం మంది బడుగు బలహీన వర్గా పిల్లలే చదువుకుంటున్నారని, వారందరికీ ప్రభుత్వము అన్ని విధాల వసతులు కల్పిస్తుందని తెలిపారు. బీద విద్యార్థుల చదువుకు ఆటంకం లేనివిధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలు స్థాపించిందని వాటిని ప్రతి సద్వినియోగ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయన్న నారాయణ, సైన్స్ టీచర్ సంపత్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి హమీద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, నాయకులు భూమరాజాం, అజ్మీర భాస్కర్ లతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ లో డీఎల్పీఓ విచారణ



**శంకరపట్నం:జూలై23(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో హుజురాబాద్ డీఎల్పిఓ బుధవారం శ్రీనివాస్ విచారణ చేశారు.మొలంగూర్ గ్రామంలోని సర్వేనెంబర్ 703 ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపట్టారని రావడంతో హుజురాబాద్ డీఎల్పిఓ శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేసుకున్న వారికి నోటీసులు జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు.విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్లు డీఎల్పిఓ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఎంపీవో ప్రభాకర్,పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్ ఫిర్యాదు టీజెస్ జిల్లా అధ్యక్షులు మోరే గణేష్ ఉన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ

## జయష్ రంజన్ ఐఏఎస్ ని కలిసిన ఎమ్మెల్యేలు కడియం, నాయిని,కె ఆర్ నాగరాజు



**హనుమకొండ జిల్లా జులై 23(మనవార్త ప్రతినిధి):** ఉమ్మడి వరంగల్ జిల్లా కి స్పోర్ట్స్ స్కూల్ క్రికెట్ స్టేడియం మంజూరు చేయాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయష్ రంజన్ ఐఏఎస్ ని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లతో కలిసి వినతి పత్రం అందజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.అనంతరం స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయష్ రంజన్ ఐఏఎస్ సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే స్పోర్ట్స్ స్కూల్ అండ్ క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ పజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడించాలి




**గంభీరావుపేట. జూలై 23 మన వార్త ప్రతినిధి.**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో గెలుపే లక్ష్యం కావాలని, ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడించాలని బుధవారం రోజు గాయత్రి ఫంక్షన్ హాల్ లో, మండల బిజెపి సమావేశం కోడె రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు, బిజెపి మండల అధ్యక్షుడు కోడ రమేష్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి శక్తి చెప్పడానికి సమయం ఆసన్నమైందన్నారు. నేడు భారతీయ జనతా పార్టీ గ్రామం, మండలాల్లో బలమైన శక్తిగా అవతరించిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామాల నుండలాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు, తర్వాత సీనియర్ నాయకులు గంట అశోక్ దేవసాని కృష్ణ గడ్డమీది ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామాల్లో మండలంలో జరిగే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలందరికీ తెలుసునని,త్వరలోజరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం కోసం పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని,నాయకులు కార్యకర్తలకు బిజెపి పనిచేస్తున్న మోడీ ప్రభుత్వం పట్ల ప్రబలంతా విశ్వాసంతో ఉన్నారని అందుకే జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని ఓటరు అక్కున చేర్చుకుని ముఖ్యంగా కాంగ్రెస్ బిఆర్ఎస్ లను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ఆరు గ్యారంటీలు, హామీలతో అడ్డగోలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిని కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలు వాగ్దానాలను అమలు చేయడంలోవిఫల మైందన్నారు. ప్రదానంగా కాంగ్రెస్ గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని. నేడు కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రజలు సమ్మే పరిస్థితి లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గ్రామాలు, మండలాల అభివృద్ధి కోసం చేసింది ఏమి లేదని ఆయన చెప్పారు. నేడు గ్రామాల్లో, మండలాల అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విధుల తోనే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్రం ప్రభుత్వం గ్రామాలు మండలాలను అభివృద్ధి చేస్తున్న పసులను సంక్షేమం కోసం కేంద్ర అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తో పాటు సీనియర్ నాయకులు భూత అధ్యక్షులు యూత్ అందరూ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 108 బంగారు పుష్పాలతో శ్రీవారికి అష్టదళ పాదపద్మార్చన



**-స్వర్ణగిరిశున్నీ నిత్య కళ్యాణ మహోత్సవం...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 23 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో , శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ బుధవారం రోజు చేయగా భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంటేశ్వరు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధానార్చకులు తిట్టకవి శ్రావణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణలో నేడు సుమారు 2800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీవారిని మాడవీధులలో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వరస్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## తండ్రి మందలించాడని యువకుడి ఆత్మహత్య



**తూప్రాన్ జులై 23 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన యువకుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు. నాగులపల్లి గ్రామానికి చెందిన ఎశ బోయిన శ్రీనివాస్(30) తండ్రి మందలించాడనే మనస్థాపనతో ఈ నెల 19న పురుగుల మందు సేవించాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందినట్లు ఎస్సై శివానందం పేర్కొన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## రామాయంపేటలో కోళ్ల దాన పరిశ్రమను తనిఖీ చేసిన అధికారులు



**రామాయంపేటజూలై 23 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు ఈరోజు రామయంపేట పరిధిలోగల కోళ్ల దాన పరిశ్రమను పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక తనికి నిర్వహించారు, ప్రభుత్వంకు వ్యవసాయానికి వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న ఫిర్యాదు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రెవిన్యూ మరియు పోలీసు వ్యవసాయ శాఖ అధికారులకు తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించిన నేపథ్యంలో ఈరోజు రామయంపేట పరిధిలోగల జయంతి కోళ్ల దాన పరిశ్రమను సందర్శించడం జరిగింది, ఈ సంఘటన లో ఎలాంటి వ్యవసాయ సంబంధ యూరియా వాడటం లేదని తనిఖీల్లో గుర్తించడం జరిగింది, అదేవిధంగా దానా తయారీలో మరియు వాడుతున్న పదార్థాల వివరాలన్నిటిని సంచులపై ముద్రించాలని ఈ దానాలో వాడే పదార్థాలను తప్పనిసరిగా సమాచార పత్రాన్ని వాడుతున్నటువంటి కస్టమర్లకు అందించాలని ఈ సందర్భంగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీ రజిని కుమారి గారు మరియు ఎస్సై బాలరాజు గారు ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ నారాయణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల నిమిత్తం మాత్రమే యూరియాను వాడుకోవాలని ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ గాని పరిశ్రమల అవసరాలకు కానీ వాడినట్టయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పరిశ్రమ యాజమాన్యానికి సూచించారు.

## తూప్రాన్ లో ఫర్టిలైజర్ షాపుల ఆకస్మిక తనిఖీ




**-కృత్రిమ ఎరువుల కొరత సృష్టిస్తే కేసులు నమోదు చేస్తాం..**

**-ఆర్డిఓ జయచంద్రా రెడ్డి, డీఎస్పీ నరేందర్ గౌడ్ ..**

**తూప్రాన్ జులై 23 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ పట్టణంలోని ఫర్టిలైజర్ షాపులను రెవిన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆర్డీవో జయచంద్ర రెడ్డి, డి.ఎస్.పి నరేందర్ గౌడ్, సీఐ రంగాకృష్ణ ల ఆధ్వర్యంలో ఫర్టిలైజర్ షాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. షాపులలో స్టాక్ రిజిస్టర్ లను చెక్ చేశారు. యూరియా విషయంలో షాపు యజమానులు రైతులకు ఇబ్బంది కలిగిస్తే ఊరుకునేది లేదన్నారు. ఇతర మందులు కొంటేనే యూరియా ఇస్తామనే షరతులను రైతులకు కల్పించవద్దన్నారు. అలాగే వ్యాపారులు యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మాలని చూస్తే షాపులను సీజ్ చేస్తామని ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, డి.ఎస్.పి నరేందర్ గౌడ్ లు హెచ్చరించారు. ఈ తనిఖీలలో తూప్రాన్ ఎస్ఐ శివానందం, పోలీస్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అధితి అధ్యాపకులు కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**గంభీరావుపేట. జులై 23 మన వార్త ప్రతినిధి**


ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట లో అతిది అధ్యాపకుల నియామకానికి అర్హులిన అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. విజయలక్ష్మి తెలిపారు.తెలుగు-2,ఇంగ్లీష్-1,కంప్యూటర్- సైన్స్ 3,కామర్స్-2. తదితర పీజీ సబ్జక్ట్స్ లలో 55 శాతం, మరియు ఎస్సి, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మార్కులు. అర్హత కలిగిన అభ్యర్థులు 26-07-2025లోగ దరఖాస్తు చేసుకోగలరు.పీహెడి, నెట్, సెట్ కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును.వీటికి సంబందించిన ఇంటర్వ్యూలు 30/07/2025 రోజున ప్రభుత్వ డీగ్రీ కళాశాల సిరిసిల్ల లో ఉదయం 10:00 నిర్వహించబడుతాయి. అభ్యర్థులు ఒరిజినల్స్ సర్టిఫికెట్సస్ తో ఇంటర్వ్యూస్ కి హాజరు కావాలని తెలిపారు.

## సామాన్యుడిలా వచ్చాడు చాయ్ క్లబ్ లో చాయ్ తాగాడు



**చిన్న శంకరంపేట జూలై 23 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** సామాన్యుడిలా వచ్చాడు అందరితో కలిసి చాయ్ క్లబ్ లో చాయ్ తాగాడు అతనే మెదక్ జిల్లా అదన కలెక్టర్ నగేష్.చిన్న శంకరంపేట మండలంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తన వాహనాన్ని పక్కన ఆపి ఒక సామాన్య వ్యక్తీ లాగా చాయ్ క్లబ్ కి చేరుకున్నాడు, అందరూ చాయ్ తాగుతున్న సమయంలో అదనపు కలెక్టర్ నగేష్ క్లబ్ లో కూర్చొని చాయ్ తాగడంతో ప్రజలు ఒక్కసారిగా ఆయనను గుర్తించి అవక్కయ్యారు, అనంతరం అక్కడే ఉన్న కొంతమంది రైతులతో యూరియా ఎరువులపై మాట్లాడారు, యూరియా ఎరువుల కోసం ఆందోళన చెందకూడదని ఆయన రైతులకు సూచించారు, యూరియా కృత్రిమ కొరత కలిగించకూడదని ఉద్దేశంతోనే పరిశ్రమలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరుగుతుందని, యూరియా కొరత ఉన్నట్టయితే తమకు సమాచారం అందించాలని, రైతులకు సూచించారు నేరుగా రైతుల వద్దకు చేరుకొని మాట్లాడడంతో అదనపు కలెక్టర్ మాతోని మాట్లాడాడా అని ఆశ్చర్య%శీ% వ్యక్తం చేశారు, జిల్లా అధికారి ఒక సామాన్య వ్యక్తీ లాగా వచ్చి రైతులతో మాట్లాడి యూరియా కోసం ఆందోళన చందోద్దని తెల్పడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు,


## బొగత జలపాతం తాత్కాలిక బంద్



**ములుగు జులై 23 మనవార్త**

వాజేడు మండలంలో భారీ వర్షాలు కురువడంతో బొగత జలపాతంకు భారీగా వర్షం నీళ్లు రావడంతో తాత్కాలికంగా మూసివేశామని, ముత్యందర జలపాతాలు,కొంగల జలపాతాలు, మామిడిలోద్ది జలపాతాలు, కృష్ణపురం జలపాతాలు మొదలైన వాటిని కూడా పర్యాటకుల భద్రతా కారణాల దృష్ట్యా శాశ్వతంగా మూసివేయడం జరిగిందని,ఈ జలపాతాలను సందర్శించడానికి అనుమతి లేదని,ఈ సలహాను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించి, అవసరమైన అటవీ, పోలీసు కేసు నమోదు చేయడం జరుగుతుందని,తిరిగి బొగత జలపాతంను సందర్శించే తేదీలను తర్వాత ప్రకటిస్తామనీ జిల్లా ఆటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ బుదవారం ప్రకటనలో తెలిపారు.

## మత్స్య సంఘాల నాయకులకు లబ్ధిదాయక పథకాలపై అవగాహన



**ఇల్లంతకుంట జులై 23 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలో బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు,కార్యవర్గ సభ్యుల కోసం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి మత్స్య యోజన పథకం ద్వారా లభించే వివిధ సంక్షేమ పథకాల గురించి సభ్యులకు సవివరంగా తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ చొప్పరి రామచంద్రం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి మత్స్యకారుడు పీఎం కిసాన్ క్రెడిట్ కార్డు సద్వినియోగం చేసుకోవాలి.మత్స్య కార్మికులు లక్ష్యంగా ఉద్దేశించిన పథకాలన్నింటిని పూర్తిగా అందిపుచ్చుకోవాలి అని పిలుపునిచ్చారు.ఇలాంటి సమావేశాల ద్వారా మత్స్య కార్మికులు అధికారిక స్థాయికి ఎదగగలుగుతారని పేర్కొన్నారు.మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలవేణి రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంఘాలకు ఆడిట్ తప్పనిసరి.అలాగే ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలు నాణ్యమైనవే ఉండాలంటూ ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ కునవేని పరశురాములు,ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్ కుమార్,ఎన్ఏఎఫ్ కోఆర్డినేటర్ దిలీప్,గజ ముదిరాజ్ మత్స్యకారుల విభాగం మండల అధ్యక్షుడు కుడుము నాగరాజు,పలు గ్రామాల నుండి వచ్చిన అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం..




**-ఏ.ఐ.యస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్..**

**ఇల్లంతకుంట జులై 23 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త పాఠశాలలు,జూనియర్ కళాశాలల బంద్ బుధవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో విజయవంతమైంది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్,వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలని,మెస్ కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని అన్నారు.విద్యారంగ సమస్యను పరిష్కరించాలని,వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ కు సహకరించి,విజయవంతం చేసిన విద్యాసంస్థలకు,ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షులు బండారి చందు గౌడ్,పున్ని పవన్,దొమ్మటి శ్రీహరి,గుంటి రాజు,జామచెట్టి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జువెలర్స్, స్వర్ణకారులతో ప్రత్యేక సమావేశం




**-వ్యాపారులకు పలు సూచనలు చేసిన-డిఎస్పి నరేంద్ర గౌడ్..**

**తూప్రాన్ జులై 23 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మున్సిపాలిటీలోని జువెలర్స్, స్వర్ణకారుల వ్యాపారులతో డిఎస్పి నరేందర్ గౌడ్ బుధవారం తన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యాపారులకు డిఎస్పి పలు సూచనలు సలహాలు అందజేశారు. ప్రతినిత్యం సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న విషయాన్ని వ్యాపారులకు గుర్తు చేశారు. నిర్వాహకులు ప్రతి షాప్ లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విలువైన ఆభరణాలను విక్రయించే వ్యక్తులపై అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఏ చిన్న అనుమానం వచ్చిన పోలీస్ శాఖకు సమాచారమిచ్చి నేరాల అదుపునకు సహకరించాలని కోరారు. సమావేశంలో సిఐ రంగ కృష్ణ, ఎస్సై శివానందం, వ్యాపారులు, స్వర్ణకారులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన డిసిఒ రామకృష్ణ



**గంభీరావుపేట జూలై 23 మన వార్త ప్రతినిధి.**

గంభీరావుపేట మండలంలోని గాసింగవరం గంభీరావుపేట.గ్రామంలోనీ ఉన్నటువంటి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంఫర్టిలైజర్ షాపు డి సి ఓ రామకృష్ణ తోపాటు గంభీరావుపేట ఏవో సలావుద్దీన్ తనిఖీ చేశారు. తనిఖీలు భాగంగా రైతులకు అందుబాటులో ఉన విత్తనాలు, వాటికి సంబంధించిన సర్టిఫికెట్లు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు లైసెన్సులను తనిఖీ చేశారు. రైతులకు న్యాయమైన గుర్తింపు పొందిన కంపెన్ విత్తనాలు మాత్రమే అమ్మాలని తెలియపరిచారు . వీరితోపాటు ప్రాథమిక వ్యవసాయ సంఘం సీఈవో రాజిరెడ్డి వారి సిబ్బంది ఉన్నారు

## భూభారతి దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హసన్ పర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్**

హసన్ పర్తి జులై 23(మనవార్త ప్రతినిధి):భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని ఆయా విభాగాలను సందర్శించి అధికారులు సిబ్బందిని గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూభారతి మాడ్యూల్ ఫైళ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అదేవిధంగా రోజువారీగా సాగుతున్న భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ చల్లా ప్రసాద్,ఇతర అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులలో సంబంధిత రైతులకు నోటీసులు అందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా నాయబ్ తహసిల్దార్ రహీం పాషా,ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**నిజాంపేట జూలై 23 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల ప్రజలకు పోలీస్ శాఖ వారి సూచనలను జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూరాబోయే రెండు మూడు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో చెరువులు మరి కుంటల వద్దకు వెళ్లవద్దని, వరద ప్రవహించే రోడ్లను దాటవద్దని, ఎలక్ట్రిక్ స్తంభాలను తాకవద్దని తెలిపారు.లోతట్టు ప్రాంతాలలో మరియు పాడుబడిన ఇండ్లలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నాము. ఏదైనా అత్యవసర సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ లేదా డయాల్ 100 కి సమాచారం అందించాలని కోరారు.

## వ్యవసాయ, రెవెన్యూ,.మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా తనిఖీలు చేపట్టిన అధికారులు.



**నిజాంపేట జూలై 23 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు నిజాంపేట మండలం నార్లపూర్ శివారు లోని కోళ్ల దాన పరిశ్రమను ప్రత్యేక తనికి నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ప్రభుత్వంకు వ్యవసాయానికి వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్,రెవిన్యూ, పోలీసు వ్యవసాయ శాఖ అధికారులకు తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించిన నేపథ్యంలో బుధవారం కోళ్ల దాన పరిశ్రమను సందర్శించడం జరిగింది.ఈ సంఘటన లో ఎలాంటి వ్యవసాయ సంబంధ యూరియా వాడటం లేదని తనిఖీల్లో గుర్తించారు.అదేవిధంగా దానా తయారీలో మరియు వాడుతున్న పదార్థాల వివరాలన్నిటిని సంచులపై ముద్రించాలని ఈ దానాలో వాడే పదార్థాలను తప్పనిసరిగా సమాచార పత్రాన్ని వాడుతున్నటువంటి కస్టమర్లకు అందించాలని ఈ సందర్భంగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో సోమలింగారెడ్డి, ఎస్సై రాజేష్ రెవెన్యూ అధికారి రాజలింగం,పాల్గొన్నారు.

## ఈనెల 29న వరంగల్ కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



**-లి కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి...**

**-లి ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అడ్డూరి అనిల్ మాదిగ...**

**ఎల్కతుర్తి జూలై 23( మన వార్త ప్రతినిధి )**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో ఈ ప్రభుత్వ విఫలమైందన్నారు ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల ఇంచార్జ్ అడ్డూరి అనిల్ మాదిగ, దానిలో భాగంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారంగా వికలాంగులకు పెన్షన్ 6000 అలాగే పెన్షన్ దారులకు 4000 పెంచుతామని చెప్పి హామీ ఇచ్చారు. తీరా అధికారంలోకి రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు 6000 అలాగే మిగతా వృద్ధులకు, వితంతువులకు,ఒంటరి మహిళలకు,నేత,గీత కార్మికులకు పెన్షన్ 4000 చేస్తామని ఆ హామీ ఇచ్చారు కానీ దానిని నిలబెట్టుకోలేకపోయారు. ఇచ్చినటువంటి హామీని వెంటనే నెరవేర్చాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల జూలై 29న చలో వరంగల్ కు పిలుపునిచ్చారు. మా ఎల్కతుర్తి మండలం నుంచి నుండి అధిక సంఖ్యలో వికలాంగులను, ఒంటరి మహిళలను, పెన్షన్ దారులను, వితంతువులను నేత బీడీ కార్మికులను తరలించాలని మండలంలోని ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులకు పిలుపునిచ్చారు. వారితో పాటు ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులు వికలాంగులు పెద్ద మొత్తంలో ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కుల మత భేదం లేకుండా పెన్షన్ దారులు అందరు కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేస్తున్నటువంటి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ అడ్డూరి అనిల్ మాదిగ అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో నాలుగు బాత్రూంలు కట్టించిన చింతపల్లి వెంకటయ్య గౌడ్



**జులై 23. మన వార్త ప్రతినిధి**

మాడుగుల మండలం కలకొండ గ్రామంలోజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో చింతపల్లి వెంకటయ్య గౌడ్ తన సొంత ఆర్థిక సాయంతో ప్రాథమిక పాఠశాలలో నాలుగు బాత్రూంలు నిర్మాణాము చేయడం జరిగింది. ఈరోజు బాత్రూంలను ఓపెన్ చేయడం జరిగింది. వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ పాఠశాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని సొంత ఖర్చులతో పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని. వెంకటయ్య గౌడ్ అన్నారు. ఇంకా రానున్న రోజుల్లో కలకొండ గ్రామ అభివృద్ధికై నేను నాకు తోచిన సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పడం జరిగింది. స్కూల్ హెచ్ఎం మేడం. వెంకటయ్య గౌడ్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలకొండ గ్రామ బూరెల సుమన్ గౌడ్. బచ్చమోని మల్లేష్ యాదవ్ చింతపల్లి మల్లేష్ గౌడ్. చింతపల్లి నరసింహగౌడ్ తాండ్ర మల్లేష్.డొంకి సాయిలు. మేకల సైదులు.నాయి నినాగేష్. బూరెల శీను. అంబోజు నరసింహ.యాదవ్ శేఖర్. సముద్రాల వెంకటయ్య యాదవ్. పులి సైదులు.గొర్రె హనుమంత్ రెడ్డి. రామ్ రెడ్డి. ఏం డి జహంగీర్. ఎండి జాఫర్. నగరికంటి యాదయ్య. నక్కరకంటి వెంకటయ్య.. నాగిళ్ల మాసయ్య. డొంకి సైదులు.డొంకి రాజు. కావలి బుచ్చిమయ్య. గోరంట్ల వెంకటయ్య. సురేష్. సత్యనారి. మైపాల్ తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్‌లోకి యువ నాయకుల ప్రవేశం..



**-మాజీ జెడ్పిటిసి సిద్ధం వేణు సమక్షంలో ఘన స్వాగతం...**

**ఇల్లంతకుంట, జూలై 23 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని పోత్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన యువ నాయకులు రోండ్ల కర్ణాకర్ రెడ్డి,ఏనుగుల నవీన్ బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీరికి ఘనంగా స్వాగతం లభించింది.మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి సమక్షంలో ఈ చేరిక జరిగింది.నూతనంగా పార్టీలో చేరిన నేతలకు కండువాలు కప్పి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 420 పథకాలలో ఒక్కదీ కూడా నిజంగా పేదలకు ప్రయోజనం కలిగించలేకపోయింది.అందుకే కాంగ్రెస్‌కి చెందిన నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారు.తెలంగాణ ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి తీసుకొస్తారన్న నమ్మకం మా పార్టీకి ఉంది,అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పట్నం అశ్విని శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షుడు కదురు శేఖర్,నాయకులు ఆకుల తిరుపతి,పోకల రాజేశం,పట్నం స్వామి,పట్నం మహేందర్,బండారి మహేష్, గుంటి మధు,తోడేటి సతీష్, గుంటి నాగరాజు,గుంటి శ్రీకాంత్ (తిరుమల్),కోల రాజు,కుంభం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కలకొండ గ్రామ అభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయం చేస్తా-చింతపల్లి వెంకటయ్య గౌడ్



**జులై 23 మన వార్త ప్రతినిధి**

కలకొండ గ్రామంలో జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో చింతపల్లి వెంకటయ్య గౌడ్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రెండునోట్స్ బుక్కులు రెండు పెన్నులు వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ కలకొండ గ్రామ అభివృద్ధికి పాఠశాలల అభివృద్ధి కొరకై తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ చేస్తానని వెంకటయ్య గౌడ్ సూచించడం జరిగింది.అదేవిధంగా కలకొండ గ్రామ ప్రజలందరూ తమకు సహకరిస్తే కలకొండ గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ అభివృద్ధిని అత్యున్నతమైన స్థాయిలో ఉంచాలని ప్రత్యేకంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో గొర్రె హనుమంత రెడ్డి.గొర్రె రామ్ రెడ్డి.బూరెల సుమన్ గౌడ్. బచ్చమోని మల్లేష్ యాదవ్.. చింతపల్లి మల్లేష్ గౌడ్.నరసింహ గౌడ్.డొంకి సాయిలు.డొంకి సైదులు.. నాగిళ్ల మాసయ్య. మేకల సైదులు.బూరెలశీను.అంబోజునరసింహ.కావలి బుచ్చయ్య. ఎండి జాంగిర్. ఎండి జాఫర్. తాండ్ర మల్లేష్. గోరంట్ల వెంకటయ్య. గోరంట్ల సురేష్. డొంకి రాజు. నక్కరికంటి యాదయ్య. నక్కర కంటి వెంకటయ్య. నాయిని నాగేష్. సముద్రాల వెంకట యాదవ్. మహిపాల్. బాలమోని యాదయ్య. కలకొండ గ్రామ ప్రజానీకం భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది..

## బీసీ రిజర్వేషన్లపై రామ్ చందర్ రావు 48 గంటల్లోగా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి



**-లేదంటే బీసీ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం...**

**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్...**

**హనుమకొండ జులై 23(మనవార్త ప్రతినిధి):** బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చడం కుదరదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు ఢిల్లీలో ప్రకటించడాన్ని బీసీలమంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని, బీసీ రిజర్వేషన్లు పెంచకపోతే బిజెపి బీసీల ద్రోహుల పార్టీగా చరిత్రలో నిలిచిపోతుందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.విద్యార్థిగా ఉన్నప్పుడే ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర ఆయనకు ఉందని,ఇప్పుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయిన తర్వాత తొలిసారి చేపట్టిన ఢిల్లీ పర్యటనలో సామాజిక రిజర్వేషన్లపై తనకున్న వ్యతిరేక భావాన్ని, బీసీ రిజర్వేషన్లపై లేనిపోని అబద్ధాలు చెబుతూ విషం వెళ్లగక్కాడని వేణుగోపాల్ గౌడ్ ఆరోపించారు.రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు 50 శాతం సీలింగు విధించిందని చెబుతున్న రామ్ చందర్ రావు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో పరిమితి దాటి 60శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న విషయం స్వతగా న్యాయవాది అయిన ఆయనకు తెలువదా అని వేణుగోపాల్ గౌడ్ ప్రశ్నించారు.బిజెపి పార్టీలో బీసీ నేతలను పార్టీ నుండి పొమ్మనకుండా పొగ పెట్టి గెంటివేసే కుట్ర జరుగుతుందని, అందుకు బీసీ సామాజిక వర్గానికి చెందిన ఉపరాష్ట్రపతి జనదేవ్ దన్కర్ చేత రాజీనామా చేయించారని, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయను పదవి నుండి తొలగించారని,బీసీ సీఎం నినాదంతో ఎన్నికలకు వెళ్ళిన బిజెపి కనీసం ప్రతిపక్ష నేత కూడా అత్యంత సీనియర్ నాయకులు నాలుగు సార్లు శాసనసభ సభ్యులుగా ఎన్నికైన రాజా సింగ్ కు ఇవ్వకుండా అవమానించి పార్టీలో నుండి గెంటివేశారని,అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బీసీలకు ఇస్తామని నమ్మించి ఇవ్వకుండా మోసం చేశారని,వేణుగోపాల్ గౌడ్ బిజెపిపై మండిపడ్డారు.బిజెపి బీసీలను పార్టీ నుండి పంపించడం ఉపరాష్ట్రపతితో ఆగదని, భవిష్యత్తులో బీసీ ప్రధాని అయిన నరేంద్ర మోడీని కూడా ప్రధాని పీఠం నుండి దించి వేయడానికి కుట్రలు చేస్తున్నారని వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.బీసీ రిజర్వేషన్లపై బిజెపి నేతలు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని 42శాతం బీసీ రిజర్వేషన్లు10 శాతం ముస్లిం సామాజిక వర్గానికి కేటాయిస్తున్నారని,కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతుంటే, డాక్టర్ లక్ష్మణ్ మాత్రం బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని చెబుతున్నారని,ఇప్పుడు తీరా రామ్ చందర్ రావు మాత్రం బీసీ రిజర్వేషన్లు తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం కుదరదని చెప్తుండడం చూస్తే బీసీ రిజర్వేషన్ల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధికి వారి మాటలే నిదర్శనమన్నారు.నాటి మండల కమిషన్ నుండి మొదలుకుంటే నేటి బీసీ రిజర్వేషన్ల వరకు బిజెపి పార్టీ బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూనే ఉన్నదని దీనిని బిజెపి పార్టీలో ఉన్న బీసీలంతా గ్రహించి బిజెపికి రాజీనామా చేసి బీసీల నిరసనను తెలియజేయాలని కోరారు. బిజెపిలో అగ్రకులాల హిందువులకు ఒకరకంగా బీసీ హిందువులపై ఇంకొక రకంగా వ్యవహరిస్తూ బీసీ హిందువులపై కక్షగట్టి వివక్షతతో వ్యవహరిస్తుందని, ఈ వైఖరి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీసీలంతా ఏకమై బిజెపిని రాజకీయంగా భూస్థాపితం చేస్తారని వేణుగోపాల్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు. 48 గంటల్లోగా బీసీ రిజర్వేషన్లపై బిజెపి పార్టీ కానీ రామ్ చందర్ రావు చేసినటువంటి వాక్యాలు ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని అన్నారు.

## లికల్వకుర్తిబస్ స్టేషన్ లో ఎమ్మెల్యేకసిరెడ్డినారాయణరెడ్డిఆధ్వర్యంలోసంబరాలులిజులై 23 మనవార్తప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీలో 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం చేశారని కల్వకుర్తి ఎమ్మెల్యే, కసిరెడ్డి నారాయణరెడ్డితెలిపారు. మహిళల ఉచిత ప్రయాణ ఖర్చు 6700 కోట్లని తెలిపారు. విజయ వంతంగా కొనసాగుతున్న మహాలక్ష్మీ పథకం అమలులో భాగంగా నేడు (బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టిసి డిపోలతోపాటు 341బస్ స్టేష న్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వంపిలుపునిచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమ లవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు.ఆర్టీసికి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్ లు, ఇతర సిబ్బంది, అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రిపొన్నం ప్రభాకర్ అభి నందించారనీ ఎమ్మెల్యే గుర్తు చేశారు.సంస్థ పరిరక్షణ, ప్రయాణికుల భద్రత,ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు వడుతున్నాయని.. దూర ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూఆర్టీసీ వృద్ధి సాధించడంఅభినందనీయమన్నారు. ప్రతి మహిళా నెలకు 45 వేల వరకు ఉచిత ప్రయాణంద్వారాఆదాచేసుకుంటూన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు, 341 బస్ స్టేషన్లలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పిలుపునిచ్చినట్టు తెలిపారు. అందులో భాగంగా బస్ స్టేషన్లు, డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలని.. అన్ని డిపోల్లో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలునిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సంబురాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమావేశానికిఆహ్వానించాలని.మహిళాప్రయాణీకులతోపాటు ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలన్నారు. డిపోలు, ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతితో సత్కరించనున్నట్టు తెలిపారు. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలనునిర్వహించాలన్నారు. పుస్తకాలు,వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలని సూచించారు. పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు, 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్లు, భద్రతా సిబ్బందిని సత్కరించాలని అధికారులను ఆదేశించారు.18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటిందని.ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగాకొనసాగుతుండటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ పథకంలో లబ్దిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు.ఈ పథకాన్ని.. దిగ్విజయంగా అమలు చేయడంలోభాగస్వాములైన..ఆర్టీసీ కార్మికులు,సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలుతెలియజేశారు.

## స్వతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకున్న బీజేపీ నాయకులు..



**ఇల్లంతకుంట జులై 23 (మన వార్త ప్రతినిధి)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు,విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ మరియు బాలగంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్వతంత్ర సమరయోధులను స్మరించుకోవడం,అలాంటి మహానుభావుల జయంతులను నిర్వహించేందుకు అవకాశం రావడం గర్వకారణమని తెలిపారు.దేశానికి జీవితాంతం సేవ చేసిన చంద్రశేఖర్ ఆజాద్ పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణ అని చెప్పారు.అలాగే బాలగంగాధర్ తిలక్ హిందూ సమాజంలో చైతన్యాన్ని కలిగించేందుకు గణేష్ ఉత్సవాలను సామూహికంగా ప్రారంభించి,హిందూ సంఘటనకు బాటలు వేసిన ఘనత ఆయనదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రల సంతోష్,జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్,కొలనూరు ముత్తవ్వ,మామిడి హరీష్,రోడ్ల మధుసూదన్,మండల నాయకులు అమ్ముల అశోక్, క్రియాశీల సభ్యులు పినీకాశి అనిల్ మరియు పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్..



**జమ్మికుంట, జులై 23( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి, పిట్టలవాడ, క్రిష్ణ కాలనీ, అంబేద్కర్ కాలనీ, హౌసింగ్ బోర్డు కాలనీ లోతట్టు ప్రాంతాలను బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ సిడిఎంఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే, జూన్ నెలలో డ్రైన్ లోని షిల్ట్ ను ముందుగానే తొలగించడం జరిగిందన్నారు. రానున్న మూడు రోజులు వర్షాలు అధికంగా ఉన్నందున మున్సిపల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మున్సిపల్ సిబ్బందిని మూడు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసరమైన సమయంలో మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈ ఈ శ్రీ కాంత్, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో బోనాల పండుగకు భారీగా ఏర్పాట్లు




**-లి ఆలయాల వద్ద సౌకర్యాలకు రూ.30 లక్షల నిధుల మంజూరు...**

**-లి కార్పొరేటర్ మందుముల రజితారెడ్డి...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 23, మనవార్త.**

ఉప్పల్ లో బోనాలకు భారీగా ఏర్పాట్లను చేయనున్నట్లుగా కార్పొరేటర్ మందుముల రజితారెడ్డి పేర్కొన్నారు. మహంకాళి, పోచమ్మ ఆలయాలతో పాటు ఇతర ఆలయాల వద్ద కూడా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. బోనాలను పురస్కరించుకొని డివిజన్ కు రూ.30 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా చెప్పారు.ప్రతి ఆలయం వద్ద లైట్లు, పారిశుద్ధ్యం, మంచినీరు, ఇతర అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. బుధవారం పలు విభాగాల అధికారులతో కలిసి రజితరెడ్డి డివిజన్ లోని పలు ఆలయాలను సందర్శించి కల్పించాల్సిన సౌకర్యాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరిలాల్,డిఈ వెనీల్ గౌడ్,డిఈ చందన, ఏఈ రాజ్ కుమార్,ఎంటమాలజీ ఏఈ నరేష్ రెడ్డి, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డిఈ రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు, బిక్కుమాల అంజయ్య,గుప్తా, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, మహంకాళి దేవాలయ చైర్మన్, తేల్కల మోహన్ రెడ్డి, గౌరిగే ఐలయ్య,గుజ్జు భాస్కర్,ఎర్ర నరసింహ,లింగంపల్లి రామకృష్ణ,సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి,మంద మురళీకృష్ణ రెడ్డి,శాగా శేఖర్, శ్రీకాంత్ గౌడ్,గుమ్మడిల్లి కృష్ణ, మీనంపల్లి అండలు,మాశెట్టి రాఘవేంద్ర, అలుగుల అనిల్ కుమార్,మహంకాళి రాజు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయానికి దాతల వితరణ..



**-లి 108 పత్రాల వెండి నాగవల్లి,లాకర్ బహుకరణ...**

**జమ్మికుంట, జులై 23( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ పట్టణంలోని నవగ్రహ, సంతోషిమాత సహిత, పంచముఖ ఆంజనేయస్వామి, అయ్యప్పస్వామి దేవాలయానికి ఆలయ చైర్మన్ కొత్త అశోక్ రెడ్డి కూతురు మరియు అల్లుడు కోమళ్ల రాధిక - విజేందర్ రెడ్డి దంపతులు దేవాలయంలో గల పంచముఖ ఆంజనేయస్వామికి ఇష్టమైన 108 పత్రాల వెండి నాగవల్లి సమర్పించారు. అలాగే అయ్యప్ప స్వామి దేవాలయానికి లాకర్ (బీరువా) బహుకరించారు. వారికి వారి కుటుంబానికి ఆ ఆంజనేయస్వామి, అయ్యప్ప స్వామి ఆశీస్సులు మరియు దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ నిర్వహకులు మనస్ఫూర్తిగా దీవించారు.

# స్వేరోస్ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధిగా ఆకినపల్లి ప్రవీణ్..



**జమ్మికుంట, జులై 23( మన వార్త ప్రతినిధి):**

అక్షరం,ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం అనే అంశాలతో కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కాకుండా దేశం నలుమూలల విస్తరిస్తూ అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని ఆత్మగౌరవంతో బ్రతకాలి అని గొప్ప ఉద్దేశంతో స్వేరోస్ నెట్వర్క్ ను స్థాపించిన మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పిన మాటలని నిత్యం అనుసరిస్తూ ప్రతినిత్యం తన అడుగుజాడల్లో నడుస్తూ గ్రామ గ్రామాన ఎవరెవరికి ఏ అవసరాలు ఉన్నాయో తెలుసుకుంటూ ప్రతి సమస్యకి పరిష్కారం చూపిస్తున్న గొప్ప నెట్వర్క్ లో నిర్వహించిన జిల్లా కమిటీలో తనదైన శైలిలో స్వేరోస్ నెట్వర్క్ ని విస్తరిస్తున్న ఆకినపల్లి ప్రవీణ్ కి జిల్లా అధికార ప్రతినిధి పదవి రావడం చాలా సంతోషంగా ఉంది అని కమిటీని ఏర్పాటు చేసిన స్వేరో రాష్ట్ర కో కన్వీనర్ గడప రాజు, మరియు సీనియర్ స్వేరో నాయకులు ఎర్ర రాజు అన్నారు. స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షునిగా జెట్టిపల్లి అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా స్వేరోస్ ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి ఆకినపల్లి ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి..



**జమ్మికుంట, జులై 23( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట మండల కేంద్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీటం వేయాలని పోటీకి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ నాయకుడు ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడు వాసాల సుధీర్ కోరారు. జమ్మికుంట పట్టణ కేంద్రంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పది కాలాలపాటు ప్రజాసేయస్సుకు పని చేయాలంటే గ్రామాలలో యువతకు అవకాశం ఇవ్వాలని కోరారు.. యువ రక్తం హస్తం పార్టీలో ఉన్నంతగా మరే పార్టీలో లేదని చెప్పారు.. హుజురాబాద్ నియోజవర్గం పరిధిలో యువతి యువకులకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి పోటికి అవకాశం కల్పించాలని అన్నారు.. హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నాయకత్వంలో రాబోయే ఎన్నికలలో స్థానికంగా కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుంది అని వ్యక్తం చేశారు.. జమ్మికుంట మండల పరిధిలోని నాయకత్వంలో పార్టీ శ్రేణులు బలంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.. కేంద్రస్థాయిలో ఏఐసిసి అగ్రనేత లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మార్గదర్శకంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను యువతకు అవకాశం ఇవ్వాలని అన్నారు..గత పాలకులు మాదిరిగా అనుభవాలు తెలియని నాయకులు అధికారంలోకి వస్తే గ్రామాలలో అభివృద్ధి జరగదని ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.. స్థానిక కాంగ్రెస్ నాయకత్వంలో ఈ విషయాలన్నిటిని రాష్ట్ర నాయకులు నియోజకవర్గ నాయకులు గమనించి యువతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పోటీకి పెద్దపీఠం వేయాలని కోరారు.. పార్టీ పెద్దల మార్గదర్శనంలో యువతకు ఉత్సాహంగా పనిచేసే అవకాశాన్ని నాయకత్వం పరిశీలించాలని వాసాల సుధీర్ కోరారు..

# వంగపల్లి అంజయ్య స్వామికి ఘన సన్మానం



**గజ్వేల్ జూలై 23 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బుధవారం యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సిద్దిపేట జిల్లా ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోలి సంతోష్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ, ప్రజలను భక్తి మార్గం వైపు వెళ్లే విధంగా కృషి చేస్తూ ప్రతి మంగళవారం కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో భక్తులకు మహా అన్న ప్రసాదం అందజేస్తూ,పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికి సన్మానం చేయడం జరిగిందని ఆధ్యాత్మిక ధార్మిక సేవా కార్యక్రమాలలో మరింత ముందుకు సాగాలని కోరుకోవడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఆలేరు ఆర్యవైశ్య నాయకుడు బిజ్జాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



**గజ్వేల్ జూలై 23 ( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని బుధవారం యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు వాసవి ఉపాసకులు ఐవీఎఫ్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఈ నెల 29న కాచారం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు, ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజలు పాల్గొనవలసిందిగా కోరుకుంటూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల భద్రయ్య,గజ్వేల్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ, ఆలేరు ఆర్యవైశ్య నాయకుడు బిజ్జాల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు

# మాజి ఎంపికి శుభాకాంక్షల వెల్లువ..



**జమ్మికుంట, జులై 23( మన వార్త ప్రతినిధి):**

కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పుట్టినరోజు సందర్భంగాకరీంనగర్ కే డి సీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ బీ ఆర్ ఎస్ నియోజకవర్గ యూత్ నాయకులు జేకే.జవ్వాజి చిరంజీవి జోడు కుమారస్వామిహనుమకొండ లోని వారి నివాసంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

Edited, Published & Owned by BHUPATHI SANTHOSH. Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | RNI No: TGTEL/25/A1882,Email:Mana vaartha tg. Daily@gmail.com